క్లుప్తంగా

రైల్వే ఉద్యోగుల నిరసన



రాయదుర్గం రైల్వే స్టేషన్ ముందు నిరసన తెలుపుతున్న రైల్వే ఉద్యోగులు

రాయదుర్గంటౌన్: ఏఐఆర్ఎఫ్, ఎస్‌డబ్ల్యూఎంయూ హుబ్లీ జోన్, మైసూర్ డివిజన్ యూనియన్ల పిలుపు మేరకు 8వ వేతన సంఘం ఏర్పాటులో కేంద్ర ప్రభుత్వ జాప్యాన్ని ఖండిస్తూ రైల్వే ఉద్యోగులు శుక్రవారం నిరసన తెలిపారు. స్థానిక రైల్వే స్టేషన్ ముందు ఉద్యోగులు నినాదాలు చేస్తూ నిరసన తెలియజేశారు. 8వ వేతన సంఘం ఏర్పాటులో జాప్యం జరుగుతుందని ఎస్‌డబ్ల్యూఎంయూ కోశాధికారి జనార్దన తెలిపారు. కార్యక్రమంలో శంకర్ తదితరులు పాల్గొన్నారు.

అపూర్వ సమ్మేళనం



ఎంఈఓ తిప్పేస్వామిని సన్మానిస్తున్న తోటి ఉపాధ్యాయులు

కుందుర్పి: జెడ్పీ ఉన్నత పాఠశాలలో 1986–87 బ్యాచ్ పదోతరగతి విద్యార్థులు పాఠశాలలో శుక్రవారం అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. నాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. పూర్వ గురువులు తిప్పేస్వామి, ఈరప్ప, నాగరాజు తదితరులను సన్మానించారు. నూతన ఎంఈఓ లక్ష్మీదేవిని సన్మానించారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్



సీజ్ చేసిన ట్రాక్టర్‌ను చూపుతున్న పోలీసులు

కళ్యాణదుర్గం (కంబదూరు): కంబదూరు మండలం చెన్నంపల్లి వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు శుక్రవారం సీజ్ చేశారు. ఎస్ఐ లోకేష్ సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ చేశారు. ఇదే సమయంలో చెన్నంపల్లి వాగు నుంచి ఇసుక ట్రాక్టర్ వెళ్తుండగా, రికార్డులు, అనుమతులు లేకపోవడంతో సీజ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

వైఎస్సార్‌సీపీ నాయకుడు మృతి



సుధాకర్ మృతదేహానికి నివాళులర్పిస్తున్న వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ రూరల్: మోపిడి వైఎస్సార్‌సీపీ ఎంపీటీసీ తలారి సుంకమ్మ భర్త సుధాకర్ అనారోగ్యంతో గురువారం మృతిచెందాడు. వైఎస్సార్‌సీపీ ఉరవకొండ సమన్వయకర్త వై.విశ్వేశ్వర రెడ్డి గ్రామానికి చేరుకొని సుధాకర్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి అండగా ఉండి, ఆదుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మోపిడి సర్పంచ్ సిద్ధార్థ, నాగరాజు, ఆంజనేయులు, ఆనంద్, రామకృష్ణ, గోవింద్ నాయక్, ములగిరిపల్లి ఓబన్న, చిన్న ముష్టూరు నరేష్ పాల్గొన్నారు.

బాధిత రైతుకు ఆర్డీఓ భరోసా

కళ్యాణదుర్గం రూరల్: ముదిగల్లు గ్రామానికి చెందిన రైతు బొమ్మయ్య అధికారుల చుట్టూ తిరిగినా న్యాయం జరగలేదని సెల్ఫీ వీడియో తీసుకుని గురువారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన విషయం తెలిసిందే. శుక్రవారం బాధితుడు బొమ్మయ్యతో ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ వసంత్‌బాబు, తహసీల్దార్ భాస్కర్ మాట్లాడారు. సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

ఆర్డీటీ సేవలు పునరుద్ధరించాలి



ఆర్డీటీ ఎఫ్‌సీఆర్‌ఏ లైసెన్సు పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తున్న గిరిజన తండాల పెద్దలు

ఉరవకొండ: ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్‌ఏ పునరుద్ధరణకు తీర్మానం చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను బంజారా సంఘం జాతీయ నేత ఎస్‌కే కేశవనాయక్ కోరారు. శుక్రవారం వజ్రకరూరు మండలం రూపానాయక్ తండాలో వెంకటాంపల్లి చిన్నతండా, పందికుంటతండా, జరుట్లరాంపురంతండా, కూడేరు మండలం కలగల్లతండా, రూపానాయక్ తండా పెద్దలతో సమావేశమయ్యారు బంజారా నేత ఎస్‌కే కేశవనాయక్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్‌ఏను పునరుద్ధరించే వరకూ ఐదు గిరిజన గ్రామాల్లో దసరా పండుగ జరుపుకోబోమని, పండుగపూట పస్తులుండి నిరసన తెలుపుతామని గ్రామ పెద్దలు తీర్మానించారు. తమకు దసరా పండుగ కంటే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలను ఆదుకుంటున్న ఆర్‌డీటీ సేవలు తిరిగి పునరుద్ధరించడమే ముఖ్యమన్నారు. సేవ్ ఆర్‌డీటీ పేరుతో తాము తమ నిరసనలను తెలుపుతామన్నారు. కార్యక్రమంలో ఎస్‌కే మహేష్ నాయక్, చంద్రమోహన్, ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆలయాలకు దసరా శోభ

- 22 నుంచి దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు
- తొమ్మిది రోజుల పాటు వేడుకలు
- ముస్తాబవుతున్న ఆలయాలు
- రోజుకో అలంకరణలో దర్శనమివ్వనున్న అమ్మవారు
- ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు





కొలువు దీరనున్న బన్నీ మహంకాళి అమ్మవారు, అమావాస్య పూజకు సిద్ధమవుతున్న మహాలక్ష్మి అమ్మవారు

రాయదుర్గం: విజయదశమి రానే వచ్చింది.. అమ్మవారి ఆలయాలకు శోభ తెచ్చింది. దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాలకు రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల్లోని అమ్మవారి ఆలయాలు సుందరంగా ముస్తాబవుతున్నాయి. విద్యుత్ దీప అలంకరణ పనులు జరుగుతున్నాయి. బన్నీ మహంకాళి అమ్మవారి ఆలయాల ముందున్న రహదార్లకు ఇరువైపులా విద్యుత్ తోరణాలు ఏర్పాటు చేస్తున్నారు. అమ్మవారి కటౌట్లు, విగ్రహాలు ప్రతిష్ఠించే పనిలో పాలకవర్గాలు, అధికారులు సిద్ధమవుతున్నారు. తొమ్మిది రోజుల పాటు రోజుకో ప్రత్యేక అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారు. రాయదుర్గం పట్టణంలోని శాంతినగర్, కూరగాయల మార్కెట్, కోర్టు పక్కన ఉండే బన్ని చెట్ల వద్ద విద్యుత్ దీపాలు ఏర్పాటు చేస్తున్నారు. అలాగే కోటలో వెలసిన వాసవీ కన్యకాపరమేశ్వరి, కాళికాంబేశ్వరి, హటకేశ్వరుడి ఆలయాల్లో పుస్తక పఠానోత్సవం నిర్వహించేలా కార్యచరణకు శ్రీకారం చుట్టారు. ఆదివారం అమావాస్య కావడంతో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగనీకుండా ఆలయాల వద్ద సౌకర్యాలు పరిశీలిస్తున్నారు.

తొమ్మిది రోజుల అలంకరణలు ఇలా

దేవీశరన్నవ రాత్రుల ఉత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజులు పాటు రోజుకో అలంకరణలో అమ్మవారు దర్శనం ఇవ్వనున్నారు. సెప్టెంబర్ 22న బాలా త్రిపురసుందరిదేవి, 23న గాయత్రీదేవి, 24న శ్రీ అన్నపూర్ణదేవీ, 25న కాత్యాయనిదేవీ, 26న మహాలక్ష్మీదేవీ, 27న లలితాత్రిపుర సుందరిదేవీ, 28న మహాచండీదేవీ, 29న సరస్వతిదేవీ, 30న శ్రీ దుర్గాదేవీ, అక్టోబర్ 1న మహిషాసురమర్దినిదేవీ, 2న రాజరాజేశ్వరిదేవీ అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఈ ఏడాది ప్రత్యేకంగా రెండు రోజులు అదనంగా ఉత్సవాలు జరుపుకోనున్నారు. సాధారణంగా ప్రతి ఏడాదీ తొమ్మిది రోజులు మాత్రమే శరన్నవరాత్రులు ఉండేవి. ఈ ఏడాది రెండు రోజులు మాత్రమే ప్రత్యేకంగా వచ్చినట్టు అర్చకులు తెలిపారు.

ఆలయాల వద్ద పటిష్ట భద్రత

బన్ని మహంకాళీ అమ్మవారి ఆలయాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేస్తాం. మహిళలంతా వేకువజామున 4 గంటలకే బన్ని దర్శనం మొదలు కానుండడంతో ప్రత్యేక నిఘా ఏర్పాటుకు చర్యలు చేపట్టాం. ముఖ్యంగా చీకటి ప్రాంతాలకు మహిళలు ఒక్కరే వెళ్లకుండా జాగ్రత్తలు వహించాలి. రహదారుల్లో వెళ్లేసారి అనుమానిత వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచాలి. మహిళల వెంట తోడుగా ఒకరు వెళ్లాలి. ఎక్కడెక్కడ ఎలాంటి భద్రత చర్యలు చేపట్టాలో పరిశీలించి సిబ్బందిని అప్రమత్తం చేస్తాం.

– జయానాయక్, అర్బన్ సీఐ, రాయదుర్గం

పిల్లల ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలి



బచ్చేహళ్లిలో పోషణ మాసం నిర్వహిస్తున్న దృశ్యం

శెట్టూరు: పిల్లల ఆరోగ్యంపై పురుషుల భాగస్వామ్యం ఉండాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భారతి అన్నారు. శుక్రవారం మండలంలోని బచ్చేహళ్లి అంగన్‌వాడీ కేంద్రంలో 8వ పోషణ మహోత్సవం నిర్వహించారు. ఈనెల 17 నుంచి అక్టోబర్ 16 వరకు పోషణ మాసం కార్యక్రమాలు నిర్వహిస్తున్న సూపర్‌వైజర్ తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ జానకి, శారద, ఆదిలక్ష్మి, లక్ష్మి, గర్భిణులు, బాలింతలు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విడపనకల్లు: పోషకాహారం తీసుకుంటేనే ఆరోగ్యంగా ఉండొచ్చని ఎంపీపీ కరణం పుష్పావతి అన్నారు. శుక్రవారం గడేకల్లు గ్రామంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయకుమారి ఆధ్వర్యంలో రాష్ట్రీయ పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. సర్పంచు సుశీల, ఎంపీటీసీ ఓబుళేసు, ఉమాశంకర్, అంగన్‌వాడీ కార్యకర్తలు విజయ, వనిత, భారతి, రంగమ్మ, హేమలత, లక్ష్మి, నిర్మల, మాధురి, యానిమేటర్ స్రవంతి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

వజ్రకరూరు: శిశువు సంరక్షణలో పురుషుల సహకారం అవసరమని వక్తలు అన్నారు. శుక్రవారం గూళ్యపాళ్యం, పీసీ ప్యాపిలితండాలోని అంగన్‌వాడీ కేంద్రాలు (1,2)లలో పోషణ మాసోత్సవం నిర్వహించారు. సర్పంచు కురుబ లక్ష్మయ్య, సూపర్‌వైజర్ హసీనా తదితరులు హాజరయ్యారు. అంగన్‌వాడీ కార్యకర్తలు సువర్ణమ్మ, కృష్ణవేణి,సూపర్‌వైజర్ రబియా, అంగన్‌వాడీ కార్యకర్తలు లక్ష్మీదేవి, లోకమ్మ, అమీనా, గంగమ్మ, ఎర్రమ్మ పాల్గొన్నారు.

21, 22 తేదీల్లో రాష్ట్ర స్థాయి సెపక్‌తక్రా పోటీలు



జిల్లా స్థాయి జట్టుకు క్రీడా దుస్తులతో పాటు కప్‌లు, షీల్డ్‌లు స్పాన్సర్ చేస్తున్న ఎస్‌కే ఆర్‌సీ క్లబ్ సభ్యులు

ఉరవకొండ: స్థానిక జెడ్పీ సెంట్రల్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఈనెల 21, 22 తేదీల్లో రాష్ట్రస్థాయి సెపక్ తక్రా జూనియర్ బాల, బాలికల పోటీలు ప్రారంభం కానున్నట్లు సెపక్ తక్రా అసోసియేషన్ చైర్మన్ సప్తగిరి మల్లికార్జున శుక్రవారం తెలిపారు. చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాలకు చెందిన బాల, బాలికల జట్లు ఈపోటీల్లో పాల్గొంటాయన్నారు. పోటీల్లో పాల్గొనే బాల, బాలికల జట్లకు క్రీడాదుస్తులతో పాటు విజేత, ట్రోఫీలు, మెమొంటోలు ఉరవకొండ ఎస్‌కే ఆర్‌సీ క్లబ్ వారు స్పాన్సర్‌గా ముందుకొచ్చినట్లు తెలిపారు. అనంతరం సీనియర్ పీడీ మారుతీప్రసాద్ మాట్లాడుతూ క్రీడాకారులకు భోజన వసతిని సంఘం చైర్మన్ సప్తగిరి మల్లికార్జున, సెంట్రల్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం రాజేశ్వరి ఏర్పాటు చేయనున్నారు. అనంతరం ఎస్‌కేఆర్‌సీ క్లబ్ ఆవరణలో క్లబ్ ఉపాధ్యక్షుడు ఎర్రిస్వామినాయుడు, కార్యదర్శి రవీంద్రనాథ్ క్రీడాకారులకు దుస్తులు అందించారు. అనంతరం సెపక్‌తక్రా సంఘం ప్రెసిడెంట్ షాహిన్‌కు షీల్డ్‌లు, కప్‌లు అందించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ, క్లబ్ ఈసీ సభ్యులు శ్యామ్‌రావు, డీకే ప్రసాద్‌లు పాల్గొన్నారు.

డెంగీని అరికట్టడం మనందరి బాధ్యత



సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

రాయదుర్గంటౌన్: డెంగీ అతి సాధారణ వైరల్ జ్వరం మాత్రమేనని, సరైన జాగ్రత్తలు పాటించకపోతే ప్రాణాపాయ స్థితికి దారి తీసే అవకాశం ఉన్నందున, డెంగీ అరికట్టడం మనందరి బాధ్యత అని మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ నాగేంద్రప్రసాద్ సూచించారు. శుక్రవారం పట్టణంలోని 31వ వార్డులో సీజనల్ వ్యాధులు, ఫ్రైడే డ్రైడేపై మహిళలకు అవగాహన కల్పించారు. డెంగీ వ్యాధిని వ్యాపింజేసే దోమల పెరుగుదలను అరికట్టడానికి నిరంతరం జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జ్వర లక్షణాలు ఉంటే సొంత వైద్యానికి వెళ్లకుండా వెంటనే సమీప ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందాలన్నారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు సూర్య, హెల్త్ సెక్రటరీలు సునీత, నాగమణి, వనజాక్షి, ఆశా కార్యకర్తలు ఉమ, మారెక్క, ఈశ్వరమ్మ, పద్మ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

కుందుర్పి: సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వైద్యాధికారులు తరుణ్‌సాయి,సోమశేఖర్ తదితరులు సూచించారు. శుక్రవారం మండలంలోని జంబుగుంపల గ్రామంలో వైద్యశిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో కేన్సర్, సుగర్,ఎయిడ్స్ తదితర దీర్ఘకాలిక రోగులకు రక్తపరీక్షలతో పాటు మందులు అందజేశారు.

స్వచ్ఛ రాయదుర్గం అందరి లక్ష్యం



స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ శిల్ప, అధికారులు

రాయదుర్గంటౌన్: స్వచ్ఛ రాయదుర్గం మనందరి లక్ష్యం కావాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వచ్ఛతాహీ సేవ–స్వచ్ఛ ఉత్సవ్‌లో భాగంగా క్లీన్ అండ్ గ్రీన్ చేపట్టారు. అధికారులు, విద్యార్థులతో కలిసి చీపురుపట్టి పరిసరాలను శుభ్రం చేశారు. ఆమె మాట్లాడుతూ పరిసరాల శుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యపడుతుందన్నారు. స్వచ్ఛ రాయదుర్గంలో ప్రతి విద్యార్థి భాగస్వాములు కావాలన్నారు. స్వచ్ఛత ప్రాధాన్యతపై తల్లిదండ్రులతోపాటు ఇరుగుపొరుగు వారికి అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, కౌన్సిలర్లు, మున్సిపల్ డీఈ సురేష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రవీంద్రయాదవ్, విద్యార్థులు, శానిటరీ సెక్రటరీలు పాల్గొన్నారు.

విద్యుత్ కేబుల్ చోరీతో రైతుల్లో ఆందోళన

రాయదుర్గంటౌన్: మండలంలోని మల్లాపురం తండాలోని పంట పొలాల్లో దుండగులు విద్యుత్ మోటార్ల కేబుల్‌ను ఎత్తుకెళ్తుండడంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. మూడు నెలల్లో దాదాపు 30 మోటార్ల కేబుల్ ఎత్తుకెళ్లినట్లు రైతులు నరసింహారెడ్డి, రాజునాయక్, హేమచంద్రారెడ్డి, సిద్ధప్ప తదితరులు వాపోయారు. శుక్రవారం తెల్లవారుజామున నరసింహారెడ్డి, రాజు నాయక్‌కు చెందిన తోటల్లోని మోటార్ల కేబుల్ చోరీ చేసినట్లు తెలిపారు.

ట్రాన్స్ ఫార్మర్ల ధ్వంసం

బ్రహ్మసముద్రం : మండలంలోని సంతేకొండాపురం పంచాయతీలోని ఎస్. కోనాపురం సమీపంలో సోమశేఖర్ అనే రైతు పొలంలో ట్రాన్స్‌ఫార్మర్‌ను దుండగులు గురువారం రాత్రి ధ్వంసం చేశారు.అందులోని రాగి వైరును ఎత్తుకెళ్లారు. బాధితులు పోలీసులకు శుక్రవారం ఫిర్యాదు చేశాడు. పిల్లలపల్లి గ్రామ పరిధిలో రెండు వ్యవసాయ పొలాల్లో రెండు ట్రాన్స్ ఫార్మర్లను ధ్వంసం చేశారు.

ఎంఈఓ-1గా మహమ్మద్ అర్షాద్

రాయదుర్గంటౌన్: రాయదుర్గం నూతన ఇన్‌చార్జ్ ఎంఈఓ–1గా టీ. మహమ్మద్ ఇర్షాద్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పని చేసిన ఎంఈఓ–1 నాగమణి గత ఆగస్టు 30న పదవీ విరమణ చేశారు. అనంతపురం న్యూ టౌన్‌లోని ఉర్దూ హైస్కూల్‌లో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఈయన్ను రాయదుర్గం ఎంఈఓ–1గా ఎఫ్ఏసీ బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన బాధ్యతలు చేపట్టగా, కార్యాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు, యూనియన్ల ప్రతినిధులు కలిసి శుభాకాంక్షలు తెలియజేసి సత్కరించారు.

మహిళలను ముంచిన కూటమి ప్రభుత్వం



రామనగర్ కొట్టాలలో పథకాలపై అడిగి తెలుసుకుంటున్న నాయకులు



తిమ్మసముద్రం పంచాయతీలో చంద్రబాబు మోసాన్ని వివరిస్తున్న వైఎస్ఆర్‌సీపీ నేతలు

- బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీలో వైఎస్సార్‌సీపీ నేతలు

కణేకల్లు: ప్రతి సారీ ఎన్నికలకు ముందు హామీలు ఇవ్వడం.. ఓట్లు వేయించుకొని అధికారంలోకొచ్చిన తర్వాత మోసం చేయడం చంద్రబాబుకు అలవాటేనని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మానందరెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.ఉషారాణి, జెడ్పీ సభ్యురాలు డి.పద్మావతి, వైస్ ఎంపీపీ లీలావతి, పంచాయతీరాజ్ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదిసద్గురు చంద్రశేఖర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మారెంపల్లి మారెన్న మండిపడ్డారు. శుక్రవారం మండల కేంద్రమైన కణేకల్లులో "బాబూ ష్యూరిటీ... మోసం గ్యారెంటీ"తో రీకాల్ చంద్రబాబుస్ మ్యానిఫెస్టో కార్యక్రమం నిర్వహించారు. సంజయ్‌నగర్, రామనగర్ కొట్టాల, బస్టాండ్ కొట్టాల ప్రాంతాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు కార్యక్రమం నిర్వహించారు. అనుబంధ సంఘాల నేతలు ఆర్కే బద్రీ, డి.శ్రీనివాసులు, హళ్లి నాగరాజు, వేమన, పాటిల్ గోవర్ధన్‌రెడ్డి, కెంగుట రామిరెడ్డి, కోఆప్షన్ సభ్యులు చిన్న సర్మాస్, స్థానిక నాయకులు రామకృష్ణ, సుదర్శన్‌రెడ్డి, కొట్టాల వన్నూరుస్వామి, జీలాన్, నబీషా, రాజు, కుమార్, మారెప్ప, విజయ్, రాము కొండారెడ్డి, మధు, హరి భాస్కర్‌రెడ్డి, యర్రగుంట హనుమంతు, మారెంపల్లి మహేష్, గోపాల్, బాషా తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబును నిమ్మితే మోసం గ్యారెంటీ

కళ్యాణదుర్గం రూరల్: చంద్రబాబును నమ్మితే మోసం గ్యారెంటీ అని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గోళ్ల సూరి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తిమ్మసముద్రం పంచాయతీల్లో బాబు ష్యూరిటీ..మోసం గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో అమలుకాని హామీలు ఇచ్చి అధికారం చేపట్టాక ఇచ్చిన హామీలను తుంగలోకి తొక్కిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అనంతరం గ్రామంలో నూతన కమిటీలను నాయకులు ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు మల్లాపురం మల్లి, అశోక్ రెడ్డి, సర్పంచు శేఖరప్ప, ఎంపీటీసీ ధనాంజి, నాయకులు సోమశేఖర్, నిజాంవలి, శ్రీనివాసులు, బోరంపల్లి రామిరెడ్డి, దొడగట్ట మురళి, వన్నూరస్వామి తదితరులు పాల్గొన్నారు.

'చలో మెడికల్ కాలేజీ'కి తరలివెళ్లిన నాయకులు



పెనుకొండకు తరలివెళ్లిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు

కళ్యాణదుర్గం: కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వెంటనే ఆపాలని వైఎస్సార్‌సీపీ యూత్ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం చలో పెనుకొండ మెడికల్ కాలేజీ కార్యక్రమానికి కళ్యాణదుర్గం నుంచి యూత్ నాయకులు తరలివెళ్లారు. నియోజకవర్గ యూత్ విభాగం అధ్యక్షుడు చరణ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మెడికల్ విద్యను సామాన్యులకు దూరం చేస్తోందన్నారు. వైఎస్సార్‌సీపీ హయాంలో అన్ని వర్గాలకూ దగ్గర చేసినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేసేందుకు కుట్ర చేస్తోందని మండిపడ్డారు. యూత్ నాయకులు శ్రీకాంత్, అజయ్, ఓ ప్రకాష్, షేక్షావలి, వంశీ, మల్లికార్జున, ఏసేపు, ప్రతాప్, కాశీ రాం నాయక్, రవితేజ, ఎరుకుల రమేష్ పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఆపాలి

ఉరవకొండ: మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయం సరికాదని ఏఐఎస్ఎఫ్ నాయకులు అన్నారు. శుక్రవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టారు. స్థానిక ఆర్అండ్‌బీ అతిథిగృహం నుంచి క్లాక్‌టవర్ వరకు కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా విద్యార్థులు ర్యాలీ చేశారు. అనంతరం క్లాక్‌టవర్ వద్ద మోకాళ్లపై నిల్చొని నిరసన తెలిపారు. జిల్లా సహయ కార్యదర్శి తగ్గుపర్తి చందు మాట్లాడారు. ఏఐఎస్ఎఫ్ నాయకులు రాజు, రాజేష్, కరుణాకర్, లాలుస్వామి, ఖాసీం, సిద్దిక్, మన్సూర్‌వలి తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకులకు దీటుగా గ్రామీణులకు తపాలా సేవలు



మాట్లాడుతున్న పోస్టల్ శాఖ జిల్లా ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్

బొమ్మనహాళ్: గ్రామీణ ప్రాంతాల్లోనూ బ్యాంకులకు దీటుగా తపాలా సేవలు అందించనున్నట్లు పోస్టల్ శాఖ జిల్లా ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద తపాలా శాఖ ఖాతాదారులకు వివిధ పథకాలపై నిర్వహించిన అవగాహన సదస్సుకు జిల్లా ఇన్‌స్పెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పోస్టల్ శాఖ అందించే సేవింగ్స్, కరెంటు అకౌంట్ సేవలు, బ్యాంకింగ్ సదుపాయం, నిఫ్ట్, ఆర్‌టీజీఎస్, ఐఎంపీఎస్ చెల్లింపులు, పోస్టల్ ఖాతాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల డీబీటీ పథకాలను పొందొచ్చన్నారు. కార్యక్రమంలో డీటీ మధుసూదన్‌రావు, ఐపీపీబీ అసిస్టెంట్ మేనేజర్ నవనీత, ఎంఈ మల్లికార్జున, స్థానిక నాయకులు మల్లికార్జున, పోస్టల్ శాఖ సిబ్బంది ఉమ్లానాయక్, వన్నూరస్వామి, సదానంద, శివానంద తదితరులు పాల్గొన్నారు.

యూరియా పారదర్శకంగా పంపిణీ చేయాలి



మార్కెట్ యార్డులోని ఏడీఏ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

రాయదుర్గంటౌన్: రైతులకు యూరియా పారదర్శకంగా పంపిణీ చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు మల్లికార్జున డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక మార్కెట్‌యార్డు ఏడీఏ కార్యాలయం ముందు సీపీఎం ఆధ్వర్యంలో పార్టీ నాయకులతో కలిసి ధర్నా చేశారు. నాయకులు మాట్లాడుతూ రైతులకు సకాలంలో యూరియా అందజేసి పంటలను రక్షించాలని బాధ్యత ప్రభుత్వానిపై ఉందన్నారు. జిల్లాలో ఆగస్టు, సెప్టెంబర్ మాసాల్లో వర్షాలు అధికంగా కురవడంతోపాటు హెచ్చెల్సీ నీరు రావడంతో రైతులు పంటలు సాగుతున్నట్లు చెప్పారు. యూరియా అందుబాటులో లేక రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు నాగరాజు, మధు, తిమ్మరాజు, శంకర్, రమేష్, కృష్ణ నాయక్, ఆంజనేయులు, అశోక్‌కుమార్, వన్నూరుస్వామి, అంజి తదితరులు పాల్గొన్నారు.

మహిళల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యం



కమలపాడులో వైద్యపరీక్షలు చేస్తున్న వైద్యాధికారి తేజశ్వి

వజ్రకరూరు: మహిళలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండడమే స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ లక్ష్యమని వైద్యాధికారి తేజశ్వి తెలిపారు. శుక్రవారం కమలపాడు ప్రభుత్వ పాఠశాలలో స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. వైద్యాధికారులు తేజశ్వి, సర్దార్‌వలి, ఎంపీహెచ్ఈఓ గురుప్రసాద్, హెచ్ఎం లక్ష్మణమూర్తి, హెచ్ఈ సత్య, సూపర్‌వైజర్లు సుశీలమ్మ, నాగశంకర్, సీహెచ్ఓ లక్ష్మీదేవి, ఏఎన్ఎంలు భ్రమరాంబ, జయమ్మ,ఎంఎల్‌హెచ్‌పీలు అనురాధ, భారతి, నిర్మల,104 సిబ్బంది పాల్గొన్నారు.

గుమ్మఘట్ట: మహిళల ఆరోగ్యమే ప్రధానమని పీహెచ్‌సీ వైద్యులు రమేష్, సందేశ్, రాంకిశోర్ తెలిపారు. మండలంలోని 75 వీరాపురం, బీటీపీ గ్రామాల్లో స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సూపర్‌వైజర్ ఆదిబయమ్మ, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఎల్పీజీ సిలిండర్లు నిల్వచేస్తే చర్యలు

కళ్యాణదుర్గం రూరల్: ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్లు అక్రమంగా నిల్వ చేస్తే చర్యలు తప్పవని విజిలెన్సు అధికారి నరేంద్ర భూపతి అన్నారు. శుక్రవారం పట్టణంలోని బోయ బసప్పగుడి వద్ద భాస్కర్ అనే వ్యక్తి ఇంట్లో అక్రమంగా నిల్వ చేసిన 15 ఎల్‌పీజీ సిలిండర్లను విజిలెన్స్ అధికారులు పట్టుకుని, రెవెన్యూ అధికారులకు అప్పగించారు. భాస్కర్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేశారు.

ఆకస్మిక తనిఖీ

కళ్యాణదుర్గం రూరల్: పాలవాయిలో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలను జిల్లా ఉపవిద్యాధికారి శ్రీనివాసులు, ఎంఈఓ విజయకుమారి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల నిర్మాణంలో తరగతులను పరిశీలించారు. నాణ్యతను పాటించాలని కాంట్రాక్టర్‌కు చూచించారు.

వారపు సంత వేలంతో రూ.92 వేల ఆదాయం

బొమ్మనహాళ్: గోవిందవాడలో జరిగే వారపు సంతలో సుంకం వసూలకు అధికారులు శుక్రవారం వేలంపాట నిర్వహించారు. డిప్యూటీ ఎంపీడీఓ దాస్ ఆధ్వర్యంలో పంచాయతీ అధికారులు గ్రామ సచివాలయంలో వేలం నిర్వహించారు. ఈ వేలంలో ఏడుగురు పాల్గొనగా, సుంకం వసూలు హక్కులు రూ.92 వేలుకు వన్నూరుస్వామి దక్కించుకున్నాడు. పంచాయతీ కార్యదర్శి బాబాఫక్రుద్దీన్ పాల్గొన్నారు.

వేలంతో రూ.1.14 లక్షల ఆదాయం

కణేకల్లు: కణేకల్లు ఎక్సైజ్ పోలీసు స్టేషన్‌లో శుక్రవారం ద్విచక్ర వాహనాల వేలం సజావుగా సాగింది. అనంతపురం ఎక్సైజ్ సూపరింటెండెంట్ రామమోహన్ ఆధ్వర్యంలో సీఐ ఉమాబాయి, ఎస్ఐ షేక్షావలీలు ద్విచక్ర వాహనాల వేలం నిర్వహించారు. రూ.1,14,500 ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు. రూ.30 వేలు విలువ చేసే మద్యాన్ని అధికారులు ధ్వంసం చేశారు.

స్మార్ట్ రేషన్‌కార్డులు పంపిణీ చేయండి

కూడేరు: స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయాలని తహసీల్దార్ మహబూబ్ బాషా ఆదేశించారు. శుక్రవారం సీఎస్‌డీటీ శాంతకుమారి, డీలర్లతో తన చాంబర్‌లో తహసీల్దార్ సమావేశం ఏర్పాటు చేశారు.

అధికారికంగా ఆదేశాలు అందలేదు

కూడేరు: ఎఫ్‌బీ పథకం దరఖాస్తులు స్వీకరించేందుకు ఎలాంటి ఆదే శాలు లేవని తహసీల్దార్ మహబూబ్ బాషా తెలిపారు. శుక్రవారం ఆయన తన చాంబర్‌లో విలేకరులతో మాట్లాడారు. కుటుంబ ప్రయోజనం (ఎఫ్‌బీ)పథకం లబ్ధి కోసం 2017 తర్వాత భర్త మరణించిన మహిళ తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోందన్నారు.

అప్రమత్తతతోనే సైబర్ నేరాల కట్టడి

రాయదుర్గంటౌన్: జాగ్రత్తలు, అప్రమత్తతోనే సైబర్ నేరాలను కట్టడి చేయొచ్చని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ, శక్తి టీఎం ఏఎస్ఐ విజయ్ తెలిపారు. శుక్రవారం కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సురక్ష వాహనంలో ప్రాజెక్టర్ ద్వారా సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. శక్తి టీమ్ హెడ్ కానిస్టేబుల్ నజీర్, కళాశాల అధ్యాపకులు నారాయణ, కోదండరాములు పాల్గొన్నారు.

హామీలపై అసెంబ్లీలో గళం విప్పాలి

కళ్యాణదుర్గం రూరల్: కూటమి నేతలు ఇచ్చిన హామీలపై అసెంబ్లీలో ప్రజాప్రతినిధులు గళం విప్పాలని విద్యార్థి సంఘాల నాయకులు అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఆర్‌డీఓ కార్యాలయంలో రెవెన్యూ అధికారులకు వినతిపత్రం అందించారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు హను మంతరాయుడు, విద్యార్థి సంఘాల నాయకులు పవన్, మౌలిక, హర్షవర్దన్, రజిని, బాలు, గోపి, ప్రసాద్ పాల్గొన్నారు.